
మాట్లాడుతున్న బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యం

ఓల్డుబోయినపల్లి, జనవరి 28(ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీశ్‌రెడ్డి అన్నారు. పది సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా మార్గదర్శకత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న గావ్ చలో అభియాన్ కార్యక్రమాలపై ఆదివారం వర్క్‌షాప్ నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఓల్డు బోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట్‌లో గల బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో రాష్ట్ర కార్యదర్శి మాధవి, పార్లమెంట్ కన్వీనర్ ఆర్.కె.శ్రీనివాస్, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర్యారావు, జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్లు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.


అవార్డు గ్రహీతలతో జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్

తెలుగు కళలు హిందుత్వానికి అద్దం పడతాయి

బాలానగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): తెలుగు కళలు తెలుగు సాంప్రదాయాలు, హిందుత్వానికి అద్దం పడతాయని కూకట్‌పల్లి జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని త్యాగరాయ గానసభలో రాగ ఫైన్ ఆర్ట్ అకాడమీ, ఇమాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాగనాట్య అవార్డ్స్ -2024 కార్యక్రమంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభ, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వాహకులు ప్రేమ్‌కుమార్‌ను శాలువా, పూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో యాంకర్ మోహన కృష్ణ, రాగ ఫైన్ ఆర్ట్ అకాడమీ నిర్వాహకురాలు రంజనీ, ఇమాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.టి.శంకర్ రమన్ పాల్గొన్నారు.

'భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి'

అల్లాపూర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ వాసులు ఆదివారం కార్పొరేటర్ సబీహ బేగంను కలిసి కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ జలమండలి అధికారులకు ఫోన్ చేసి సమస్య తీవ్రతను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు చెప్పి సత్వరమే డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సలావుద్దీన్, సాదిఖ్, మహిళలు పాల్గొన్నారు.

'డ్రైనేజీ పైపులైన్ వేయించండి'

పేట్‌బషీరాబాద్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా తయారైందని నూతన పైపులైన్ వేయించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కెఎం.పతాప్‌గౌడ్‌కు కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని వెంకటేశ్వరకాలనీ ఈస్ట్‌లో భూగర్భ డ్రైనేజీ లైన్‌ను గతంలో ఉన్న పైపులైన్‌ను తొలగించి పెద్ద పైప్‌లైన్ వేయించాలని కాలనీ వాసులు వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ అధ్యక్షుడు వేణుగోపాలస్వామి, సంజీవరెడ్డి, మహేశ్వర్, రామ్మోహన్, ఏవీఎస్.మూర్తి, కరిముల్ల, శంకర్, నర్సింహ పాల్గొన్నారు.

● ధీరజ్‌కు బంగారు పతకం ప్రదానం



జనవరి ఒకటి నుంచి ఢిల్లీలో జరుగుతున్న క్యాంప్‌లో బాచుపల్లి వీఆర్ఎస్ విజ్ఞనజ్యోతి పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న నాగళ్ళ ధీరజ్ జూనియర్ నేవీ కేటగిరిలో అన్ని అంశాలల్లో అత్యున్నత ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ చేతులమీదుగా ధీరజ్‌కు బంగారు పతకం ప్రదానం చేశారు.

- దుండిగల్, జనవరి 28(ఆంధ్రజ్యోతి)

● సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత



శేరిలింగంపల్లికి చెందిన శ్రవణ్‌చారికి అత్యవసర వైద్యం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.1.50లక్షల ఎల్ఓసీని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.


- మియాపూర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి)



● శుభాకాంక్షలు

పద్మవిభూషన్ అవార్డు పొందిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి ఆదివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించి దేవుని పఠాన్ని బహూకరించి అభినందించారు. గతంలో 1988లో ఒకసారి 2016లో కేంద్ర మంత్రిగా మరొకసారి ఆయన భౌరంపేట్ గ్రామానికి రావడం జరిగింది. ఈ విషయాన్ని వెంకయ్యనాయుడు గుర్తుచేశారని మల్లారెడ్డి అన్నారు.

- దుండిగల్, జనవరి 28(ఆంధ్రజ్యోతి)



ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన మల్లు రవిని ఆదివారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం వేర్వేరుగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

- దుండిగల్/బాలానగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి)

● ఎన్టీఆర్ నగర్‌లో కాంగ్రెస్ నేత పర్యటన



గాజులరామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పర్యటించారు. అనంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు.

- గాజులరామారం, జనవరి 28(ఆంధ్రజ్యోతి)


రన్‌ను ప్రారంభిస్తున్న పోలీస్ అధికారులు


పాల్గొన్న రన్నర్స్

ఉత్సాహంగా దుర్గంచెరువు రన్

రాయదుర్గం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఇనార్బిట్ దుర్గంచెరువు రన్- 2024లో పలువురు అథ్లటిక్స్, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కే, 10కే, 21కే విభాగాల్లో నిర్వహించిన రన్‌లో సుమారు 6,250మంది రన్నర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆదివారం తెల్లవారు జామున నిర్వహించిన ఈ రన్‌ను మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్, డీసీపీ శిల్పవల్లి, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహశబరీస్, అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి పాల్గొని ప్రారంభించారు.

ఈ రన్‌లో విష్ణుమితల్‌రావు పురుషుల్ ఆఫ్ మారథాన్ విన్నర్‌గా నిలిచారు. ఉమా మర్రిపల్లి మహిళ ఆఫ్ మారథాన్ విజేతగా నిలిచారు. 10కిలోమీటర్ల విభాగంలో సాహేల్ అత్యంత వేగంగా రన్‌ను పూర్తిచేస్తే, మహిళ విభాగంలో బాధవ్ విజేతగా నిలిచారు. ఐడీసీఆర్ 2024 భాగస్వామ్యంగా ఉన్న నిర్మాణ్‌తో కలిసి సేకరించి సుమారు రూ.60 లక్షలను ఎల్‌జీబీటీక్యూ మహిళా ఆర్థిక సాధికారత కోసం ఉపయోగించనున్నట్లు తెలిపారు.

మున్సిపాలిటీల అభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

● భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన


భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): నగర శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపెల్లి మున్సిపాలిటీలోని జయభేరి ఎన్‌క్లేవ్‌లో రూ.75లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఆయన మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. రానున్నరోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్‌ను తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మణ్‌గౌడ్, లక్ష్మణ్, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

కొంపల్లిలో ఎమ్మెల్యే పర్యటన..

కొంపల్లి మున్సిపల్‌లోని 1,2,3 తదితర వార్డులలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కౌన్సిలర్లతో కలిసి పర్యటించారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో సదుపాయాలు కల్పించాలి

షాపూర్‌నగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): నల్లగుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దూదిమెట్ల సోమేష్‌యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పి.భాస్కర్, శివస్వామి ఉన్నారు.

విజయనగర్‌కాలనీలో సమస్యలు పరిష్కరిస్తా: ఎమ్మెల్యే గాంధీ


ఎమ్మెల్యే గాంధీని కలిసిన కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, కాలనీ వాసులు

హైదర్‌నగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్‌కాలనీలో సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యేను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, విజయనగర్‌కాలనీ వాసులు కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో డివిజన్‌లో పర్యటించి సమస్యలు పరిశీలిస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి, పనులు పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు పాల్గొన్నారు.

ముగిసిన కర్ణాటక సంగీత గళార్చన


కళాకారుల వయోలిన్ కచేరి

రాయదుర్గం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని శిల్పారామంలో కర్ణాటక సంగీత కళాకారుల గళార్చన ఆదివారం ఘనంగా ముగిసింది. ఉదయం శిల్పారామంలోని ఎత్నిక్‌హాల్‌లో 500మందికి పైగా సంగీత విద్వాంసులు కలిసి త్యాగరాజ స్వామి రచించిన ఘన రాగ పంచరత్న కృతులను, గాత్రం, వేణువు, వీణ, వయోలిన్, మృదంగం, ఘటం, మోర్సింగ్ వంటి వాద్య సహకారంతో కీర్తిస్తూ మనసులను రంజింపచేసి మరువలేని అనుభూతిని అందించారు. పంచరత్న సేవకు ముందుగా తెల్లవారుజామున సంగీత విద్యార్థులు పెద్దలు తాగ్యరాయ కీర్తనలను ఆలపిస్తూ, నగర సంకీర్తన చేస్తూ, సీతారామ లక్ష్మణ సమేత హనుమంతుల విగ్రహాలను ఊరేగించారు. పంచరత్న గోష్టిగానం జరుగుతుండగా పురోహితులు ఉత్సవ విగ్రహాలకు, త్యాగరాజ స్వామికి అభిషేకం చేశారు. అనంతరం హంపిథియేటర్‌లో గురుకుల విద్యార్థుల వయోలిన్, గాత్ర కచేరి వీనులవిందుగా జరిగింది.

సమస్యల పరిష్కారానికి నిదులు విడుదల


మాట్లాడుతున్న బండి రమేష్

బాలానగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ తెలిపారు. ఆదివారం బాలానగర్ శోభనా కాలనీ బస్టాపు వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌ల నాయకులతో సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదగిరి, నాగిరెడ్డి, లక్ష్మయ్య, మోహన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోలో ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ సేవలకు గుర్తింపు


ప్రశంసా పత్రాన్ని అందజేసిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన కింద అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అందిస్తున్న సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రీసెర్చ్ సీవోవో అపర్ణారెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ఇనిస్టిట్యూట్ రెండు దశాబ్దాలుగా రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగులకు చికిత్స అందించినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట్ దీపక్ చోడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబాబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

వేర్వరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

దుండిగల్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు మృతిచెందారు. కొంపల్లిలో ఉంటున్న నాయిని కళ్యాణ్‌రెడ్డి(20) గుండ్లపోచంపల్లిలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. కళ్యాణ్‌రెడ్డి తన మిత్రులైన జానకీరామ్ డ్రైవర్, చందు, శివసాయితో కలిసి శనివారం కారు (నంబర్ టీఎస్‌ఓ టీఎస్ 04ఎఫ్‌జే 1562)లో బాచుపల్లికి వెళ్ళారు. తిరిగి తెల్లవారుజమున 3గంటల సమయంలో వస్తుండగా బహదూర్‌పల్లిలోని సాయినాథ్ సొసైటీ మూలమలుపు వద్ద కారు విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కళ్యాణ్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తవ్రగాయాలు అయ్యాయి. దుండిగల్ పోలీసులు మృతుడి పెదనాన్న కుమారుడు సంజీవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు దుండిగల్ పోలీసులు తెలిపారు. గాయపడినవారు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

మరో ప్రమాదంలో..

ఉడోగ కన్సల్టెన్సీ వ్యాపారం చేస్తూ గండిమైసమ్మ సారెగూడెంలో నివాసం ఉంటున్న ప్రగడాల మల్లిక్రిష్ణ(28) స్థానికంగా ఓ హాస్టల్‌లో ఆదివారం భోజనం చేసి తన వద్ద పనిచేస్తున్న వ్యక్తికి ఆహారం తీసుకొని స్కూటీపై వెళ్తున్నాడు. చౌరస్తా వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వద్దకు చేరుకొన్నాడు. వెనక నుంచి వచ్చిన లారీ స్కూటీని ఢీకొట్టడంతో క్రిష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. మృతుడి బావ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

మియాపూర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుదాఘాతంతో కార్మికుడు మృతిచెందాడు. మియాపూర్ డీకే ఎన్‌క్లేవ్‌లో విద్యుత్ తీగలకు అడ్డొస్తున్న చెట్టు కొమ్మలను తొలగించేందుకు మెదక్ ప్రాంతానికి చెందిన ముమ్మని శేఖరయ్యను స్థానికులు నియమించుకున్నారు. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సమయంలో గొడ్డలి విద్యుత్ తీగలకు తగలడంతో శేఖరయ్య షాక్‌కు గురై మృతిచెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతురాలు ఆచూకీ కోసం ఆరా

గాజులరామారం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 14న ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. కేసు నమోదు చేసుకొన్న పోలీసులు ఆమె ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు. సూరారం పరిసర ప్రాంతాల్లో అదృశ్యమైన మహిళల విషయమై ఆరాతీశారు. సూరారంలోని సులబ్ కాంప్లెక్స్ టాయిలెట్‌లో ముగ్గురు మహిళలు కలిసి టాయిలెట్‌లు శుభ్రం చేసి, నిత్యం అక్కడే స్నానం చేసేవారు. ఈ సంఘన జరిగిన రోజునుంచి అక్కడికి వచ్చే మహిళలు రావడం లేదు. దీంతో అందులో ఒక మహిళ మృతురాలు అయిఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

● 13మంది అరెస్ట్

గాజులరామారం, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై దాడి చేసిన సూరారం పోలీసులు 13 మందిని అరెస్ట్ చేశారు. సూరారం బాలాజీ ప్యాకేజింగ్ పరిశ్రమ వెనుకవైపు ఆక్సిజన్ పార్కు సమీపంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లో కొందరు కోడి పందేలు నిర్వహిస్తున్నారని పక్కా సమచారమందింది. అపార్ట్‌మెంట్‌పై దాడి చేసిన పోలీసులు కోడి పందేలు ఆడుతున్న 13 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నాలుగు పందెం కోళ్ళు, 13 కత్తులు, 10 సెల్‌ఫోన్లు, 3 బైకులు, రూ. 21,550 స్వాధీనం చేసుకున్నారు.

మారణాయుధాల కేసు నిందితుడి కోసం గాలింపు


బాలానగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మారణాయుధాలు కలిగి ఉన్న కేసులో జైలుకు వెళ్ళి బెయిలుపై వచ్చి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడి కోసం బాలానగర్ పోలీసులు గాలిస్తున్నారు. మారణాయుధాలతో తిరుగుతున్న మహ్మద్ అబ్దుల్ లతీఫ్, అలియాస్ షేర్‌ఖాన్ అలియాస్ అయూబ్, అలియాస్ రబీ(45)ని బాలానగర్ పోలీసులు 2011 జనవరి 12న అరెస్ట్ చేసి జైలుకు పంపారు. బెయిల్‌పై వచ్చిన అతడు తప్పించుకుని తిరుగుతున్నాడు. నిందితుడు మణిపూర్ తోబాల్ జిల్లాకు చెందిన వాడని బేగంపేట్‌లోని ఓ ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలో సెక్యూరిటీ గార్డుగా పని చేసే వాడని సీఐ భాస్కర్ వివరించారు.


పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న జయేష్‌రంజన్, అల్లు అరవింద్

ఘనంగా కజకిస్తాన్ కాన్సులేట్ వార్షికోత్సవం

రాయదుర్గం, జనవరి 28(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని కజకిస్తాన్ కాన్సులేట్ మూడో వార్షికోత్సవాన్ని మాదాపూర్‌లోని ఐటీసీ కోహినూర్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్ మాట్లాడుతూ ఈ మూడేళ్లలో తాము అనేక మైలురాళ్లు దాటామన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ రవిగుప్తా, రిపబ్లిక్ ఆఫ్ టర్కీ కాన్సులేట్ జనరల్ హెచ్ఈ ఓర్హాన్ యల్మాన్ ఓకాన్, హైదరాబాద్ యూఏఈ కాన్సుల్ జనరల్ హెచ్ఈ ఆరీఫ్ అల్నాయి, ఏబీసీసీ కార్యదర్శి అధికార ప్రతినిధి మధయాస్కీగౌడ్, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, చిత్ర నిర్మాత అల్లు అరవింద్, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జోన్నలగడ్డ స్నేహజ, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జితేందర్ పాల్గొన్నారు.

నవలూరి సాంబశివరావు సంస్మరణ సభ


డాక్టర్ నారాయణను సన్మానిస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

నిజాంపేట్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్‌లో మేధావి, విద్యావేత్త, ఉపాధ్యాయ సంఘం నాయకులు నవలూరి సాంబశివరావు సంస్మరణ సభ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ హాజరై సాంబశివరావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఆసి యాదయ్య, జనవిజ్ఞాన వేదిక నాయకులు చారి, జిల్లా కార్యదర్శి బాలపీరు, సీపీఐ నాయకులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


వాలీబాల్ టీం విజేతలతో లక్ష్మణ్, హరీష్‌రెడ్డి తదితరులు

క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్: డా. కె.లక్ష్మణ్

కేపీహెచ్‌బీకాలనీ, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, భారత ప్రభుత్వం క్రీడా కారులను ప్రోత్సహిస్తుందని రాజ్యసభ సభ్యుడు డా. కె.లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు కూకట్‌పల్లి స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో అయోధ్య వాలీబాల్ టోర్నమెంట్ విజేతలను కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌లో కలిసి ఆదివారం ఎంపీ అభినందించారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ, రూ.15 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్లకు రూ.10వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ సభ్యులు వెంకట్‌రాజు, సాయినాథ్‌రెడ్డి, తిరుమలరావు, చిన్న, ఆనంద్, బీజేపీ నాయకులు ప్రీతం రెడ్డి, విజిత్, పప్పు పటేల్, బ్యాడ్మింటన్ అధ్యక్షుడు నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌కు భట్టికి ఆహ్వానం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వచ్చే నెలలో హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఆ సంఘం జాతీయ జీవితకాల అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు ప్రజాభవన్‌లో భట్టిని మర్యాదపూర్వకంగా కలిసి, పోటీల వివరాలను తెలియజేశారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత హైదరాబాద్‌లో ఈ ప్రతిష్ఠాత్మక పోటీలు నిర్వహిస్తుండడంతో ప్రభుత్వ సహకారం కావాలని భట్టిని లక్ష్మణ్ రెడ్డి కోరారు. ఈ పోటీలు ఫిబ్రవరి 8 నుంచి 11వ తేదీ వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్నాయి. 20 రాష్ట్రాలకు చెందిన సుమారు నాలుగు వేల మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు.

హర్షితకు స్వర్ణం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ అమ్మాయి ఎం.హర్షిత స్వర్ణ పతకం సాధించింది. బెంగళూరులో జరిగిన ఈ పోటీల్లో అండర్-18 విభాగం 40 కిలోల కేటగిరీలో హర్షిత పూమ్సేలో స్వర్ణం, ఫైటింగ్ కేటగిరీలో రజతం సాధించింది. 68 కిలోల విభాగంలో అనిరుద్ధా, 50 కి. కేటగిరీలో రితిక్ స్వర్ణాలు నెగ్గారు.

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందజేత

మియాపూర్, జనవరి 28 (ఆంధ్రజ్యోతి): సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆదివారం గోకుల్ ప్లాట్స్‌లోని సహృదయ వృద్ధాశ్రమానికి ఒక నెలకు సరిపడ నిత్యావసరాలను అందజేసింది. సీఎస్ఆర్‌లో భాగంగా పేదలు, వృద్ధుల సంక్షేమం కోసం సైబేజ్ కృషి చేస్తుందని ఆ కంపెనీ సీఎఆర్ఎస్ ఎగ్జిక్యూటివ్ సురేష్ తెలిపారు. వారికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు భవిష్యత్‌లో కూడా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఉద్యోగులు సింధు, గౌతమి, గోపీకృష్ణ, వెంకటేష్, కార్తీక్, హరీష్, సురేష్ పాల్గొన్నారు.

'హాకీని పటిష్టం చేసేందుకు కృషి'

చందానగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): జాతీయ క్రీడా హాకీని రాష్ట్ర వ్యాప్తంగా పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం కొండా విజయ్‌కుమార్‌ను ఆయన నివాసంలో హైదరాబాద్‌కు చెందిన హాకీ క్లబ్‌ల కెప్టెన్లు కలిసి హాకీ క్రీడ పటిష్టతో పాటు సదుపాయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గురునానక్ హకీక్లబ్ అధ్యక్షుడు గురుబచన్‌సింగ్, రంజిత్‌సింగ్, బాలపిర్‌సింగ్, కోచ్ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యత్వ కార్డుల పంపిణీ

బాలానగర్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల కోసమే సీపీఐ పార్టీ నిత్యం పోరాడుతుందని సీపీఐ మండల కార్యదర్శి జి.కృష్ణ అన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ పరిధి శ్రీశ్రీనగర్ సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దావీద్ మనోచారి, కృష్ణచారి, చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.

జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్‌లో విద్యార్థుల ప్రతిభ


పతకాలతో చిన్నారులు

నిజాంపేట్, జనవరి 28(ఆంధ్రజ్యోతి): జాతీయ తైక్వాండో చాంపియన్‌షిప్ బెంగళూర్ యూనివర్సి ఇండోర్ స్టేడియంలో జనవరిలో జరిగిన 12 ఎళ్లలోపు శ్రీబాలాజీ గుల్‌మోహర్ టౌన్‌షిప్‌నకు చెందిన ఎం.హర్షిత, 40కిలోల కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే సాయినాగ అనురుధ్ అండర్ 68 కేజీల కేటగిరీలో గోల్డ్‌మెడల్ సాధించగా ఆర్.రితిక్ 50కేజీల ఫైటింగ్ కేటగిరీలో సిల్వర్ మెడల్ సాధించారు. బెంగళూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురిని తెలంగాణ తైక్వాండో యూనియన్ జనరల్ సెక్రెటరి కేపీ హన్మంత్ అభినందించారు.